ChimataMusic.com
Patha Patala Parnasala

# ఒకటై పోదామా.. ఊహల వాహినిలో

చిత్రం: ఆస్తులు-అంతస్తులు(1969)

పాడినవారు: బాలు, సుశీల

సంగీతం: ఎస్.పి. కోదండపాణి

గీత రచయిత: ఆరుద్ర

---

పల్లవి:

ఒకటై పోదామా ఊహల వాహినిలో

మమతల తరగలపై.. మధువుల నురగలపై..

పరవశమొందగా ఏకమౌదమా

పరవశమొందగా ఏకమౌదమా

ChimataMusic.com

చరణం 1:

ఓ ఓ ఓ.. అనురాగసీమలో.. అందాలకోనలో.. అల్లారు ముద్దుగా ఉందామా

సొంపైన పొదరింట.. ఇంపైన గిలిగింత

సొంపైన పొదరింట.. ఇంపైన గిలిగింత..

దోబూచులాడుతూ నవ్వుకుందామా

ఒకటై పోదామా ఊహల వాహినిలో

మమతల తరగలపై.. మధువుల నురగలపై..

పరవశమొందగా ఏకమౌదమా

పరవశమొందగా ఏకమౌదమా

చరణం 2:

చిగురాకు జంపాల.. చెలరేగు చెలువాల.. ఉయ్యాలలూగుతూ ఉందామా

చిగురాకు జంపాల.. చెలరేగు చెలువాల.. ఉయ్యాలలూగుతూ ఉందామా

నింగిలో విహరించి.. నేలపై పులకించి

నింగిలో విహరించి.. నేలపై పులకించి

శృంగార జలధిలో తేలుదామా

ఒకటై పోదామా ఊహల వాహినిలో

మమతల తరగలపై.. మధువుల నురగలపై..

పరవశమొందగా ఏకమౌదమా

పరవశమొందగా ఏకమౌదమా

చరణం 3:

ఓ ఓ ఓ... వలపుల జంటగా.. సరదాల పంటగా.. సయ్యాట పాటలై సాగుదామా

తారాచంద్రులమై.. రాధాకృష్ణులమై

తారాచంద్రులమై.. రాధాకృష్ణులమై

తన్మయమొందుతూ కరిగిపోదామా

ChimataMusic.com
Patha Patala Parnasala

ఒకటై పోదామా ఊహల వాహినిలో

మమతల తరగలపై.. మధువుల నురగలపై..

పరవశమొందగా ఏకమౌదమా

పరవశమొందగా ఏకమౌదమా